## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 212 | మంగళవారం, మార్చి 4, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# బీజేపీ, పీఆర్‌టీయూకు చెరొకటి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఫలితాల వెల్లడి**

**టీచర్స్‌ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య (బీజేపీ).. పీఆర్‌టీయూ అభ్యర్థి గెలుపు**

**కొనసాగుతున్న కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఓట్ల వడబోత**

**మంగళవారం మధ్యాహ్నం కౌంటింగ్ మొదలయ్యే అవకాశం**

**చిన్న పొరపాట్లు, కామెంట్లతో ఓట్లపై అనర్హత వేటు**

**50 వేల ఓట్లు చెల్లలేదని ప్రచారం.. ఖండించిన ఈసీ**



కరీంనగర్/నల్లగొండ: రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్‌టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు. కరీంనగర్-మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల వడబోత కార్యక్రమం సోమవారం సాయంత్రం మొదలుకాగా, ఇంకా కొనసాగుతూనే ఉంది. ఓట్ల వడబోత పూర్తయ్యాక, కట్టలు కట్టి, మంగళవారం మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి అయిన సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిపై 5,521 ఓట్ల మెజారిటీతో శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. శ్రీపాల్‌రెడ్డికి 13,969 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 8,848 ఓట్లు వచ్చాయి. శ్రీపాల్‌రెడ్డి గెలిచినట్టుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి ప్రకటించారు. పీఆర్‌టీయూ-టీఎస్ బలపరిచిన అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి మొదటి నుంచీ ఆధిక్యంలోనే కొనసాగారు. నల్లగొండలోని ఆర్జాలబావిలో ఉన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాముల్లోని స్ట్రాంగ్ రూమ్‌లో కౌంటింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ బాక్సులను తీసుకొచ్చి కౌంటింగ్ హాలులో 25 టేబుళ్లపై మొదట కట్టలు కట్టే ప్రక్రియ చేపట్టి 11 గంటల వరకు పూర్తి చేశారు. అనంతరం కౌంటింగ్ ప్రారంభించారు. సాయంత్రం 3 గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యింది. మొదటి ప్రాధాన్యతలో శ్రీపాల్‌రెడ్డి అత్యధికంగా ఓట్లు సాధించారు. ఆయనకు 6,035 ఓట్లు లభించగా, ద్వితీయస్థానంలో 4,820 ఓట్లతో

(మిగతా 2వ పేజీలో)

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో
# గాదె శ్రీనివాసులు గెలుపు

**ముగిసిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు**

**రెండో ప్రాధాన్యత ఓట్లతో మ్యాజిక్ ఫిగర్ సాధించిన శ్రీనివాసులు నాయుడు**

**తాము రఘువర్మ, శ్రీనివాసులునాయుడు ఇద్దరికీ మద్ధతిచ్చామన్న అచ్చెన్నాయుడు**



ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మ ఓటమిపాలయ్యారు. గాదె శ్రీనివాసులు నాయుడు కౌంటింగ్ తొలి రౌండ్ నుంచి ముందంజలో ఉన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానం నుంచి 10 మంది పోటీ చేయగా, ఎలిమినేషన్ లో 8 మంది పోటీ నుంచి నిష్క్రమించారు. చివరికి శ్రీనివాసలు నాయుడు, రఘువర్మ మిగలగా... రెండో ప్రాధాన్యత ఓట్ల సాయంతో శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్ (10,068) సాధించి విజయం అందుకున్నారు. కాగా, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాముసీఎం చంద్రబాబు సూచన మేరకు నడుచుకున్నామని... తొలి ప్రాధాన్యత ఓటు రఘువర్మకు, రెండో ప్రాధాన్యత ఓటు శ్రీనివాసులు నాయుడుకు వేయాలని చంద్రబాబు సూచించారని వివరించారు. టీడీపీ రఘువర్మ, శ్రీనివాసులు నాయుడు ఇద్దరినీ బలపరిచిందని స్పష్టం చేశారు. కానీ వైసీపీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ ముసుగులో పోటీ పెట్టిందని విమర్శించారు. అటు పట్టభద్రుల ఎన్నికల్లో పీడీఎఫ్ ముసుగులో నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు.



# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

**కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్**

**కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి**

**ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్**

**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణకు

(మిగతా 2వ పేజీలో)

# సచివాలయం నుంచి ఇంటికి వెళుతుంటే చిట్ ఫండ్ బాధితులు వచ్చారు: సీఎం చంద్రబాబు

**సోషల్ మీడియాలో చంద్రబాబు ఆసక్తికర పోస్టు**

**సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీ మోసం చేసిందంటూ ట్వీట్**

**బాధితులంతా నరసరావుపేటకు చెందిన వారని వెల్లడి**





# తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**తెలంగాణలో కాంగ్రెస్ ఇంఛార్జి మారారన్న మహేశ్వర్‌రెడ్డి**

**ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్య**

**డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం**

# రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు కొత్త జంటలు త్వరగా ఆ పని చేయాలి.. సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు!

**లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు**

**కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని ముఖ్యమంత్రి పిలుపు**

**డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు ఇదొక్కటే మార్గమన్న సీఎం**



# ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం.. రంగంలోకి రోబోలు! : సీఎం రేవంత్



అలుగుబెల్లి నర్సిరెడ్డి నిలవగా, మూడో స్థానంలో 4,437 ఓట్లు పొంది గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి నిలిచారు. ఆ తర్వాత పూల రవీందర్ 3,115 ఓట్లతో నాలుగో స్థానంలో, బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి 2,289 ఓట్లు సాధించి ఐదో స్థానంలో నిలిచారు. సుందర్‌రాజ్ యాదవ్ 2,040 ఓట్లతో ఆరో స్థానంలో ఉన్నారు. మిగిలిన అభ్యర్థుల్లో ఒక్కరు మినహా మిగిలిన వారంతా 500 లోపు ఓట్లు వచ్చినవారే ఉన్నారు.

**రౌండ్ రౌండ్‌కూ పెరిగిన ఆధిక్యం**

ఉపాధ్యాయ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా, 24,135 ఓట్లు పోలయ్యాయి. అందులో 499 ఓట్లు చెల్లలేదు. 23,641 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. అయితే చెల్లిన ఓట్లలో సగానికి ఒకటి ఎక్కువగా పరిగణనలోకి తీసుకొని 11,821 ఓట్లు గెలుపు కోటాగా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి నిర్ణయించారు. మొదటి ప్రాధాన్యత కోటా ఓట్లు ఎవరికి రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. అలా 14 మందిని ఎలిమినేషన్ చేసి ఓట్లు లెక్కించడంతో శ్రీపాల్‌రెడ్డికి 6,165 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 4,946 ఓట్లు, హర్షవర్ధన్‌రెడ్డికి 4,596 ఓట్లు, పూల రవీందర్‌కు 3,249 ఓట్లు, సరోత్తంరెడ్డికి 2,394 ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత తక్కువగా ఓట్లున్న సుందర్‌రాజును ఎలిమినేట్ చేసి 15వ రౌండ్ ఓట్లు లెక్కించారు. ఇందులో శ్రీపాల్‌రెడ్డి ఓట్లు 6,916కు పెరిగాయి. ఆ తర్వాత బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డిని ఎలిమినేట్ చేసి 16వ రౌండ్‌లో ఓట్లు లెక్కించారు. ఇందులో శ్రీపాల్‌రెడ్డి ఓట్లు 7,673కు చేరుకున్నాయి. ఆ తర్వాత పూల రవీందర్‌ను ఎలిమినేట్ చేసి 17వ రౌండ్ ఓట్లు లెక్కించగా, శ్రీపాల్‌రెడ్డి 9,021 ఓట్లకు చేరుకున్నారు. ఆ తర్వాత మూడో స్థానంలో ఉన్న హర్షవర్ధన్‌రెడ్డిని ఎలిమినేట్ చేసి ఓట్లు లెక్కించారు. ఇందులో శ్రీపాల్‌రెడ్డికి 11,099 ఓట్లు లభించగా, నర్సిరెడ్డికి 8,448 ఓట్లు లభించాయి. నర్సిరెడ్డికి వచ్చిన మొదటి ప్రాధాన్యత ఓట్లలోని రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కించి.. శ్రీపాల్‌రెడ్డి గెలిచినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ప్రకటించారు.

**కరీంనగర్‌లో కమల వికాసం**

కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాన్ని ముందు నుంచీ ఊహించినట్టుగానే బీజేపీ కైవసం చేసుకుంది. ఉదయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రారంభమైనా.. అధికారులు జాప్యం చేయడం వల్ల ఓట్ల వడబోత తీవ్ర ఆలస్యమైంది. దీంతో సాయంత్రం 7 గంటలు దాటాక టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. రాత్రి 9.30 గంటలకు ఫలితం తేలింది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 27,088 ఓట్లకుగాను.. 25,041 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 24,144 ఓట్లు చెల్లుబాలు అయ్యాయి. 897 ఓట్లు చెల్లలేదని అధికారులు ప్రకటించారు. గెలుపు కోటాగా 12,073 ఓట్లను నిర్ధారించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులోనే బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్యకు 12,959 ఓట్లు, వంగ మహేందర్‌రెడ్డికి 7,182, అశోక్‌కుమార్‌కు 2,621, కూర రఘోత్తంరెడ్డికి 428 ఓట్లు వచ్చాయి. తొలిరౌండ్‌లోనే బీజేపీ అభ్యర్థి మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలిచారు. రాత్రి 10.20 గంటల సమయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కౌంటింగ్ సెంటర్ వద్దకు వచ్చి మల్క కొమురయ్యను అభినందించారు.

**అధికారుల లెక్కల్లో గందరగోళం..**

టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించి మొత్తం పోలైన ఓట్లలో మూడు రకాల గణాంకాలతో అధికారులు గందరగోళానికి తెరతీశారు. పోలింగ్ రోజు రాత్రి 24,895 ఓట్లు వచ్చాయని, మరునాడు శుక్రవారం 24,968 మంది ఓటేశారని, తాజాగా సోమవారం మొత్తంగా 25,041 ఓట్లు పోలయ్యాయని వెల్లడించడంపై అభ్యర్థులు మండిపడుతున్నారు.

**కొనసాగుతున్న గ్రాడ్యుయేట్ ఓట్ల వడబోత**

కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ స్థానానికి సంబంధించి కౌంటింగ్‌లో ఓట్ల వడబోత ఇంకా కొనసాగుతోంది. గ్రాడ్యుయేట్ నియోజకవర్గపరిధిలో 3.55 లక్షలకు 2,50,106 ఓట్లు పోలయ్యాయి. అందులో ముందుగా లక్ష ఓట్లను వడబోశారు. అందులో 92,000 ఓట్లు చెల్లుబాటు కాగా, 8,000 చెల్లనివిగా అధికారులు ప్రకటించారు. ఇంకా 1.5 లక్షల ఓట్లు వడబోయాల్సి ఉంది. గ్రాడ్యుయేట్ ఓటర్ల బ్యాలెట్లు కట్టలు కట్టే ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం వరకు సాగుతుందని, ఆ తర్వాతే ఓట్ల లెక్కింపు ఉంటుందని పేరు తెలిపేందుకు ఇష్టపడట్లో అధికారి సాక్షికి తెలిపారు.

**భారీగా ఇన్‌వాలీడ్ ఓట్లు.. ఆర్వోపై ఈసీకి ఫిర్యాదు**

గ్రాడ్యుయేట్‌కు సంబంధించి భారీగా ఇన్‌వాలీడ్ ఓట్లు నమోదయ్యాయని సమాచారం. దాదాపు 50 వేల ఓట్లు చెల్లకుండా పోయాయని ప్రచారం జరిగినా.. సాయంత్రానికి అధికారులు దానిని ఖండించారు. ఓటర్లు చిన్న చిన్న తప్పులతో తమ విలువైన ఓటును చెల్లకుండా చేసుకున్నారు. ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో అంకెలకు ముందు సున్నా రాయడం, ఆ అంకెకు సున్నా చుట్టడం, అంకె వేసినాక సంతకం చేయడం, దానికి ఎదురుగా టిక్ గుర్తు పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్లు పెట్టడం తదితర తప్పిదాల వల్ల భారీగా ఓట్లు చెల్లకుండా పోయాయని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థి, మాజీ మేయర్ రవీందర్ సింగ్‌లు వాపోయారు. అదే సమయంలో తమకు ఓటేసిన వారిలో అంకె ముందు సున్నా పెట్టిన వారి ఓట్లను ఇన్‌వాలీడ్ కాకుండా గుర్తించాలని ఆర్వోకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. అదే విధంగా రవీందర్‌సింగ్ ఓట్లు లెక్కించే సమయంలో జంబ్లింగ్ విధానం పాటించలేదని ఆర్వోకు వినతిపత్రం ఇచ్చారు. అంతేకాకుండా పలు బూత్‌ల ఓట్ల విషయంలో గోప్యత పాటించకుండా బయటకు వెల్లడించేలా సిబ్బంది వ్యవహరించారని ఆరోపిస్తూ.. ఆర్వో మీద ఈసీకి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తానని రవీందర్‌సింగ్ చెప్పారు. కొత్త ఓటర్లకు ఓటేసే విధానంపై అవగాహన కల్పించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టన్నెల్‌లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురండి!

## తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు




హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్. టన్నెల్ ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేకపోవడం ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలైంది. దీనిపై ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించారు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి. టన్నెల్ సహాయక చర్యలో ఆర్మీ, సింగరేణ రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ లు పాల్గొన్నాయన్నారు ఏజీ. ఘటన జరిగిన నాటి నుంచి 24 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగిస్తూనే ఉన్నామని హైకోర్టు తెలిపారు సుదర్శన్ రెడ్డి. సహాయక చర్యలను ప్రభుత్వం సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఏజీ వివరాలను నమోదు చేసిన హైకోర్టు.. ఈ పిల్ పై విచారణ ముగించింది. కాగా, ఎస్–ఎల్‌బీసీ టన్నెల్‌లో పదో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్‌లో టీబీఎం మిషన్ కటింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. అలాగే, నేడు కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ చర్యలను అధికారులు చేపట్టారు. పిల్లర్ వేసి కన్వేయర్ బెల్టును విస్తరించనున్నారు. ఇక, టన్నెల్‌లో ఊరుతున్న నీటితో పనులకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు.. టన్నెల్‌లో ఏడు మీటర్ల లోతు తవ్వినా కూడా కార్మికుల ఆచూకీ లభ్యం కావడం లేదు. జీపీఆర్ టెక్నాలజీ విఫలం కావడంతో గందరగోళం ఏర్పడుతోంది. పది రోజులుగా టన్నెల్‌లో ఉన్న వారి కోసం కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. గత నెల 22వ తేదీన శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) తొలి సొరంగం పైకప్పు కుప్పకూలడంతో గల్లంతైన 8 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదు. కార్మికులను బయటికి తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ సహాయక బృందాలు 10 రోజులుగా చేస్తున్నప్రయ త్నాలు ఇంకా ఫలించలేదు.

# గల్ఫ్ మృతుల కుటుంబాలతో సీఎం రేవంత్ సహపంక్తి భోజనం

## గల్ఫ్ అమరుల సంస్మరణ సభకు సన్నాహాలు




గల్ఫ్ దేశాలలో మరణించిన కార్మికుల కుటుంబాలతో హైదరాబాద్, ప్రజాభవన్‌లో త్వరలో 'గల్ఫ్ అమరుల సంస్మరణ సభ' ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో సీఎం ఏ. రేవంత్ రెడ్డి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని వారికి భరోసా ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 94 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.4 కోట్ల 70 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా సొమ్ము వారి ఖాతాలకు ఈనెల ఒకటిన జమ చేయించారని అనిల్ ఈరవత్రి తెలిపారు. గల్ఫ్ కార్మికులు ఆయురారోగ్యాలతో, క్షేమంగా మాతృభూమికి తిరిగి రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్నది. కానీ... దురదృష్ట వశాత్తు గల్ఫ్ దేశాలలో అకాల మరణం చెందిన మన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలిపారు. భారత దేశ సరిహద్దులు దాటి ఎడారి దేశాలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికులు సైనికుల లాంటి వారని, విదేశీ మారక ద్రవ్యం పంపిస్తూ ఆర్థిక జవాన్లుగా సేవలందించిన వారిని 'గల్ఫ్ అమరులు' గా స్మరించుకొని వారిని గౌరవించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ 'గల్ఫ్ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అనిల్ ఈరవత్రి తెలిపారు.

# రేవంత్.. మార్చి ఎనిమిది మీకు డెడ్‌లైన్: కవిత



హైదరాబాద్: మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదన్నారు బీఆర్ఎస్ ఎ?మ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు అంటూ ఘాటు విమర్శలు చేశారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తల నుంచి 10వేల పోస్టుల కార్డులు సేకరించారు. అనంతరం, పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్‌కు పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8(మహిళా దినోత్సవం)న ప్రకటన చేయకపోతే 10వేల మంది మహిళలు పదివేల గ్రామాల్లోకి వెళ్తారు. లక్షలాది పోస్టు కార్డులు తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తాం. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమాదేవి పేరు పెట్టాలి. ఈ విషయంలో మేము కూడా కేంద్రానికి లేఖ రాస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు.. ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్ప పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి. అప్పుడు ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది. 18ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలి' అని డిమాండ్ చేశారు.



# సచివాలయం నుంచి ఇంటికి వెళుతుంటే చిట్‌ఫండ్ బాధితులు వచ్చారు: సీఎం చంద్రబాబు

**సోషల్ మీడియాలో చంద్రబాబు ఆసక్తికర పోస్టు**

**సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీ మోసం చేసిందంటూ ట్వీట్**

**బాధితులంతా నరసరావుపేటకు చెందిన వారని వెల్లడి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా ఆసక్తికర విషయం వెల్లడించారు. ఇవాళ తాను సచివాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ఉండవల్లి నివాసం వద్దకు చిట్ ఫండ్ బాధితులు వచ్చారని తెలిపారు. దాంతో వారి వద్దకు వెళ్లానని, వారంతా పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందనివారని... సాయి సాధన అనే చిట్ ఫండ్ కంపెనీ తమను మోసం చేసిందని వాపోయారని చంద్రబాబు వివరించారు. "ఈ వ్యవహారంలో సుమారు 600 మంది నష్టపోయినట్టు తెలుస్తోంది. కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును చిట్ ఫండ్ యాజమాన్యం చేసిన మోసం కారణంగా పోగొట్టుకున్నామన్న ఆవేదన వారి మాటల్లో కనిపించింది. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పాను. తప్పు చేసిన వారిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు కొత్త జంటలు త్వరగా ఆ పని చేయాలి: సీఎం స్టాలిన్

**లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి సీఎం స్టాలిన్ కీలక వ్యాఖ్యలు**

**కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని ముఖ్యమంత్రి పిలుపు**

**డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు ఇదొక్కటే మార్గమన్న సీఎం**

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజనకు సంబంధించి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేందుకు కొత్త జంటలు త్వరగా పిల్లలను కనాలని అన్నారు. ఎందుకంటే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజిస్తే, తమిళనాట లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు నాగపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ... నియోజకవర్గాల పునర్విభజన కారణంగా నష్టపోకూడదంటే కొత్తగా పెళ్లైన జంటలు తక్షణమే పిల్లలు కనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. కొత్త జంటలు పిల్లలు కనేందుకు సమయంలో తీసుకోవాలని గతంలో తాను చెప్పానని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనకు సిద్ధమవుతున్నందున ఇప్పుడు పిల్లలను కనాలని, మనం జనాభా పెంచుకోకపోతే నష్టపోతామని సీఎం స్టాలిన్ చెప్పుకొచ్చారు. అదే సమయంలో, కొత్తగా పుట్టే పిల్లలకు తమిళ పేర్లే పెట్టాలని స్పష్టం చేశారు. మరోవైపు ఇదే అంశంపై చర్చించడానికి ఈ నెల 5న భారీ అఖిలపక్ష భేటీకి డీఎంకే సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమావేశానికి రావాలంటూ ఈసీ గుర్తింపు పొందిన 40కి పైగా రాజకీయ పార్టీలకు స్టాలిన్ ప్రభుత్వం ఇప్పటికే ఆహ్వానం పంపిందని సమాచారం.

# తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**తెలంగాణలో కాంగ్రెస్ ఇంఛార్జి మారారన్న మహేశ్వర్‌రెడ్డి**

**ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్య**

**డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం**

తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మారారని, ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఇంఛార్జిగా రాహుల్ గాంధీ టీమ్ నుండి పెట్టినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించినట్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మార్పు కోసం ఆమె కిందిస్థాయి నుండి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాబోయే డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే తాను మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి ఇటీవల వనపర్తి సభలో అన్నారని, కానీ ఆయనకు ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే ఢిల్లీ నుండి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం అవసరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాడి తప్పిందని, మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని ఆయన అన్నారు. ఏ మంత్రి కూడా ముఖ్యమంత్రిని ఖాతరు చేయడం లేదని విమర్శించారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

సంబంధించి గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్తులో గోదావరి జలాల విషయంలోనూ వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు. బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపు పైనా చర్చించినట్లు చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగినట్లు చెప్పారు. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు అడిగామని మంత్రి తెలిపారు. టెలిమెట్రీలకు అవసరమైతే ఏపీ వాటాను కూడా భరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# పేరుకే ప్రజావాణి,ఫిర్యాదులు తీసుకోవడానికి అధికారులు ఉండరు

## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ అధికారుల వింత పోకడ







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (మార్చి. 03)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ:-ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం రోజు రోజుకు నిరుపయోగంగా మారుతుంది.సాధారణ రోజుల్లో ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే అధికారులు ఎలాగో స్పందించారని కనీసం ప్రజావాణి కార్యక్రమం ఉన్న రోజైన అధికారులు ఎందుకు ఉండరని ఇలాగైతే తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఘట్కేసర్ మున్సిపల్ అధికారులు ప్రజల పట్ల,ప్రజావాణి కార్యక్రమం పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తీరు మార్చుకోవాలని,ప్రజావాణి కార్యక్రమాన్ని నవ్వులపాలు చేసిన ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ పై మేడ్చల్ జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని,ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## చింతలపూడిలో నగర పంచాయతీ టీడిపి ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన పార్లమెంట్ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతి కార్యక్రమం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 3 ఈ సందర్భంగా చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం, చింతలపూడి నియోజకవర్గ నాయకులు డా.మారుమూడి థామస్ మాట్లాడుతూ బాలయోగి ఐ.పోలవరం మండలం ఎదుర్లంక గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించారనీ,ఈయన పేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు చదువుకొని తొలి దళిత లోకె సభ స్పీకర్ గా, 1998 మార్చి 24న ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. ఈయన పార్లమెంట్ సభ్యుడిగా కాకుండా శాసనసభ్యుడిగా కుడా, ఉన్నత పదవిని అధిరోహించారని అన్నారు. ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో 38వ స్పీకర్గా 24 పార్టీల సంకీర్ణ ప్రభుత్వ పక్షంలో సభ నిర్వహణ ప్రతిక్షణం సాంప్రదాయాలు క్షుణ్ణంగా గ్రహించి అన్ని పక్షాల ప్రశంసలను బాలయోగి అందుకున్నారని , తెలుగుదేశం పార్టీ దళితులకు పెద్దపీట వేస్తుందనలో సందేహం లేదని, దళితులందరూ ఆయన చూపిన బాటలో నడిచి అభివృద్ధి చెందాలని కోరుకున్నారు

## ప్రగడవరం పంచాయతీ నరసింగపురం గ్రామంలో ఉపాధి హామీ ఇంకుడు గుంటలు కార్యక్రమం



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 3 ప్రగడవరం పంచాయతీ శివారు నరసింగపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు ఇంకుడు గుంటల కార్యక్రమం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది ఈ అవకాశాన్ని రైతులు అందరూ వారి వారి వ్యవసాయ క్షేత్రాలలో నిర్మించుకుంటే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది




## ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభా ప్రభంజనం

జనసముద్రం న్యూస్ దుర్గి. మార్చి 3.

ఆంధ్రప్రదేశ్, దుర్గి ఆదర్శ పాఠశాల నందు 7మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ లో అర్హత సాధించారని ప్రిన్సిపాల్ పి బాలస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024-2025 సంవత్సరానికిగాను ఎన్ఎంఎంఎస్ లో జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఆ విద్యార్థులు ముందంజలో ఉన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఒకే పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు జాతీయ ప్రతిభ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థులు ఒక్కొక్కరికి సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందనున్నదన్నారు. ఈ విజయాన్ని పాఠశాలకు అందించిన విద్యార్థులను మరియు లెక్కలు మాస్టర్ విజయ్ కుమార్ ను, ప్రిన్సిపాల్ బాలస్వామి మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.



## వాల్మీకిపురం ప్రజల దాహార్తి తీర్చిన మంత్రి

రామాపురం జనసముద్రం మార్చి 3 రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం లోని వాల్మీకిపురం నందు రాష్ట్ర. రవాణా.యువజన. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంచినీటి బోరు వేయడం జరిగినది ఈ బోరు నందు 3. ఇంచుల నీళ్లు పడడం తో ఊరి ప్రజలు సంతోషాన్ని వ్యక్త పరచడమే కాకుండా ప్రజలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఊరి ప్రజలు, మద్దిలే వాళ్ళ రమేష్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## హిందూ సంఘ సభ్యులను సన్మానించిన మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 3

లక్కిరెడ్డిపల్లె అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానంలో ఒకటి రెండు తేదీల్లో అంగరంగ వైభవంగా జాతర జరిగినది ఈ జాతరలో స్వచ్ఛందంగా హిందూ సంఘ ( విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆర్ఎస్ఎస్) సభ్యులు దాదాపు 30 మంది ఆలు పెరగక సేవ చేసినందుకు రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు, యనమల మదన్మోహన్, ఆలయ ప్రధాన కార్యనిర్వాహ అధికారి కే శ్రీనివాసులు సభ్యులకు గౌరవంగా సత్కరించడం జరిగినది హిందూ సంఘ సభ్యులు స్పందిస్తూ మమ్మల్ని సత్కరించడం చాలా సంతోషంగా ఉందని గంగమ్మ జాతరలో సేవ చేసేందుకు మమ్మల్ని ఆహ్వానించిన ఆలయ ఈవో కి ధన్యవాదాలు తెలియజేశారు



## 16న జరిగే వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణకు ఆహ్వానం

జనసముద్రంన్యూస్, మార్చి 3, మాచర్ల, నర్సరావుపేట. నరసరావుపేట లోని వడ్డెర కులస్తులను అందరూ కలసి 16-3-2025 ఆదివారం జరగబోయే వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం కు రావాలని పల్నాడు జిల్లామాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కొమెర ఆనంతరాములు,తురుమల కొండ, నరసింహారావు ,కొమెర శివ,కొమెర సాంబ, బత్తుల కుమార్ ఆహ్వానించారు.





## దాతల సహకారం తో మానవతా ఆధ్వర్యంలో రెండు లక్షల ఖర్చు తో గంగమ్మ గుడి లో పూల అలంకరణ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 3

మార్చి ఒకటి రెండు తేదీల్లో శ్రీ అనంతపురం గంగమ్మ జాతర వీనుల విందుగా లక్షల మంది జనాలతో జరిగినది జాతరకు వచ్చిన భక్తాదులకు దాతల సహకారంతో మజ్జిగ, నీరు ప్యాకెట్లు పంచడమే కాకుండా, ఆలయ గర్భగుడి, మరియు ఆలయంలో చుట్టుపక్కల రంగురంగుల పూలతో అలంకరణ మానవతా ఆధ్వర్యంలో చేసినారు వచ్చిన భక్తులను చాలా బాగా ఆకట్టుకున్నాయి ఈ విధంగా చేయడానికి సహకరించిన ప్రతి ఒక్క దాతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మానవతా కార్యవర్గం ప్రకటించారు



## ఏఐటీయూసీ పల్నాడు జిల్లా నరసరావుపేట యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ కార్మికుల ధర్నా


జనసముద్రంన్యూస్, మార్చి 3, నర్సరావుపేట.

రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ పల్నాడు జిల్లా నర్సరావుపేట లోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జెసి సూరజ్ ధనుంజయకి సమర్పించడం జరిగింది . ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ తక్షణమే 279 జీవోని రద్దు చేయాలని, ప్రవేట్ కంపెనీల పారిశుధ్య సేవలను అప్పజెప్పి విధానాన్ని విడనాడాలని, గత ప్రభుత్వంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారం చేయాలని మెమోరాండాలను సమర్పించడం జరిగింది, లేని పక్షాన ఈనెల 11వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమానికి తరలి వెళ్దామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, దాసరి రాజు, జయరాజు,వరహాలు, వందనం, మల్లి, వెంకటేశ్వర్లు, ఎస్టీబు,చిన్న జాను సైదా, ఉప్పల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిది

### - టిడిపి నాయకులు మౌర్య రెడ్డి





రాయచోటి, మార్చి 3:-(జనసముద్రం న్యూస్)

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ 83,825 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి మాట్లాడుతూ....పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా, కలకడ మండలం, ఎర్రయ్యగారిపల్లెకు చెందిన మండపల్లి ఈశ్వరయ్య కు 83,825 రూపాయల చెక్కును అందజేశారు.





## ముదిరాజ్ తెలుగు కోలీ నిత్య అన్నదాన సమాజం నందు నిత్య అన్నదాన సమాజం నందు జాగరణ

జనసముద్రంన్యూస్, మార్చి 3.శ్రీశైలం లోని ముదిరాజ్ తెలుగు కోలి నిత్య అన్న దాన సమాజం నందు మహా శివరాత్రి రోజు మహా అన్నదాన కార్యక్రమం , జాగరణ, సాంస్కృతిక మొదలగు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.




## ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 3-03-2025 నుండి 8-3-2025 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాల్య వివాహాలను నిర్మూలించుట గురించి మత పెద్దలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఆడపిల్లలకు 18 ఏళ్ల నిండే వరకు వివాహం చేయకూడదు అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని. యాక్టివ్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి. ఎన్ లలిత. కుమారి. ఝాన్సీ రాణి. జరీనా. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## ప్రత్యక్ష నాగమ్మ తల్లి దేవాలయం పున నిర్మాణము

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధిదొనకొండలో కన క దుర్గమ్మ దేవాలయం దగ్గర వేంచేసి ఉన్న ప్రత్యక్ష నాగమ్మ తల్లి దేవాలయం పున నిర్మాణము జరుగుతుంది. ఎర్రబాలెం గ్రామ వాస్తవ్యులు ముచ్చు అంకయ్య రోజమ్మల కుమారుడు వెంకట రమణ వారి ధర్మపత్ని సుజాత గత 20 సంవత్సరముల నుండి ఇక్కడ దేవాలయం నిర్మాణం చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ తల్లి అనుగ్రహం వలన సుమారు 60 లక్షల రూపాయలతో దేవాలయం నిర్మాణమునకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 5 గంటల నుండి కడప జిల్లా బద్వేల్ వేద పండితులు హెూమాలు నిర్వహించి పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది



## నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 3

చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామములో వాహన తనిఖీలు నిర్వహించు చుండగా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామము నకు చెందిన ఒక వ్యక్తి బజాజ్ పల్సర్ టూ వీలర్ మోటార్ సైకిల్ వాహనము పై కచ్చా రాటాలు రాజు అను వ్యక్తి వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకుని , విచారణ చేయగా అతను ఇచ్చిన సమాచారము మేరకు నాగిరెడ్డి గూడెం గ్రామములో వడిత్య బోడి అను మహిళ వద్ద (2) లీటర్లు నాటు సారయిను స్వాధీన పరచుకుని , వారిరువురు పై కేసు నమోదు చేయడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!





## నాగమ్మ తల్లి దేవాలయం పునర్మాణము

దొనకొండ మార్చి 03 జన సముద్రం : మండల కేంద్రంలో కనకదుర్గమ్మ దేవాలయం దగ్గర వేంచేసి ఉన్న ప్రత్యక్ష నాగమ్మ తల్లి దేవాలయం పుననిర్మాణము చేయుటకు ఎర్రబాలెం గ్రామం నివాసి ముచ్చు చిన అంకయ్య రోజమ్మల కుమారుడు ముచ్చు వెంకటరమణ వారి ధర్మపత్ని సుజాత గత 20 సంవత్సరముల నుండి ఇక్కడ దేవాలయం నిర్మాణం చేయాలని మొక్కుకొనగా ఆ తల్లి అనుగ్రహం వలన ఈ రోజున సుమారు 60 లక్షల రూపాయలతో దేవాలయం నిర్మాణమునకు భూమి పూజ నిర్వహించారు సోమవారం ఉదయం ఐదు గంటల నుండి కడప జిల్లా బద్వేల్ వేద పండితులు హెూమాలు నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలొ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## శ్రీ గంగమ్మ జాతర విజయవంతం అవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### కార్యనిర్వాహణాధికారి కే శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 3

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానంలో మార్చి ఒకటి రెండు తేదీల్లో అంగరంగ వైభవంగా జరిగిన జాతరకు సహకరించిన రాజకీయ నాయకులకు,అధికారులకు భక్తులకు ఆలయ ప్రధాన కార్యనిర్వహణ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసిన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు పోలీస్ శాఖ వారు, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, చూశారని తెలియజేశాడు, విద్యుత్ శాఖ వారు, విద్యుత్తు అంతరాయం కలవకుండా విద్యుత్తును సరఫరా చేశారు, అలాగే ప్రతి శాఖ వారు వారి వంతు సహాయంగా గంగమ్మ జాతర విజయవంతం ఇవ్వడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశాడు గంగమ్మ జాతరకు వేల సంఖ్యలో వచ్చిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు

# పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించాలి

### జైపూర్ ఎస్సై శ్రీధర్






జన సముద్రం న్యూస్ మార్చి 3 :పదవ తరగతి ,ఇంటర్ బోర్డు పరీక్షల కోసం విద్యార్థులకు మద్దతునివ్వడానికి జైపూర్ ఎస్సై జె శ్రీధర్ స్థానిక మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వసతి గృహంలో సోమవారం విద్యార్థులకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. పరీక్షల సమయంలో భయపడవద్దని ధైర్యం చెప్పి విద్యార్థులను పరీక్షలకు సిద్ధమవ్వాలని ప్రోత్సహించారు.విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని పేర్కొన్నారు .పరీక్షల సమయం దగ్గర పడుతోందని ఆందోళన చెందకుండా చక్కగా ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాల తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరీక్షలు రాసి ఉత్తమమైన ఫలితాలను పొందాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరే విధంగా విద్యార్థులకు పలు రకాల మార్గదర్శకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## గంగ జాతర సందర్భంగా హుండీ ఆదాయం మొత్తం 15,43,302 బంగారం 11.100 గ్రా, వెండి 192.880 వచ్చింది

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 3

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డీ పల్లి మండలము అనంతపురము. గ్రామం శ్రీ గంగమ్మ జాతర సందర్భంగా సేవా టికెట్లు ద్వారా 6.55. 55 77 5.00. రూపాయలు శాశ్వత హుండీల ద్వారా 4,67.260.00. మరియు తాత్కాలిక బట్టలు హుండీ డల ద్వారా రూ .419752.00. మొత్తము 15.43.302.00.లు ఆదాయం బంగారం 11.100, గ్రాములు వెండి 192.800 గ్రాములు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే శ్రీనివాసులు తెలిపారు ఈ కార్యక్రమంలో శివయ్య ఇన్స్పెక్టర్ దేవదాయశాఖ %ం%. శివయ్య, పోలీస్ సిబ్బంది,మరియు సేవా బృందం వారు అర్చకులు పాల్గొన్నారు



## కనుముక్కలలో బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం

యాదాద్రి భువనగిరి జిల్లా జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో గల శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది.స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకునిర్వహింపబడనున్నందున ఆలయ కమిటీ ఆలయాన్ని రంగు -రంగులతో,విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరింపజేశారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కమిటీ పలు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.



## హైకోర్టు ఏజీపీగా భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది సాల్మన్ రాజునియామకం

జన సముద్రం మార్చి 3 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీ సాల్మన్ రాజ్ తెలంగాణ హై కోర్ట్ ఎజీపీగా నియామకం కావడం పట్ల గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ హర్షం వ్యక్తం చేస్తూ సాల్మన్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత న్యాయవాదిఅందరితో స్నేహభావంగా ఉండే మంచి హృదయం ఉన్న వ్యక్తి కావడం వల్లే సాల్మన్ రాజ్ ఉన్నత న్యాయస్థానం ఏజీపిగా ఉన్నత స్థాయికి వెళ్ళగలిగారని రవికుమార్ శర్మ తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రవికుమార్ ఆకాంక్షించారు.




## అందుబాటులో లేకపోయినా అండగా ఉంటాడు..

**పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నగా చిలువేరు సమ్మన్న – వివాహానికై 50 కేజీల బియ్యం అందజేత**

**నిస్వార్థ సేవ చేస్తున్న మనసున్న మంచి నాయకుడు చిలువేరు సమ్మి గౌడ్**

**కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధరావత్ శంకర్**

**కాంగ్రెస్ నాయకులు నునావత్ లక్ష్మణ్**

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 3

మహాబూబాబాద్ జిల్లాకేసముద్రం మండలం భవాని గడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని శివశంకర్ నగర్ లో బండారి స్వప్న-సంపత్(లేటు) ల కూతురు అనూష వివాహము చేయుటకు ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావత్ శంకర్,కాంగ్రెస్ నాయకులు నూనావత్ లక్ష్మణ్ లు చిలువేరు సమ్మి గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆ పేదింటి ఆడ బిడ్డ వివాహానికి ఒక అన్నగా తను అందుబాటులో లేకున్నా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యుల తో 50 కేజీల బియ్యాన్ని అందజేశారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్,కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ కేసముద్రం మండలంలో నిరుపేదలు ఆపదలో ఉన్నారని తెలిసిన, లేదా ఎవరైనా బాధిత కుటుంబాలు ఉన్న వారి దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి నిస్వార్థమైన సేవా గుణంతో తాను చేస్తున్న సేవలు అభినంద నీయమని ఇలాంటి వ్యక్తులే సమాజానికి కావలసినవారు అని, వారికి మా తరఫున మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండేటి కళాధర్,రవి,నునావత్ జలంధర్,నీలం సురేష్, జల్లె వెంకటేష్,బండారి సంతోష్,జల్లే యాకయ్య,సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..



## నూతన వద్దు వరులను ఆశీర్వదించిన ఎన్ ఎస్ యు ఐ నేషనల్ ప్రెసిడెంట్ వరుణ్ చౌదరి జి.

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 3:

ఈరోజు కరీంనగర్ లో అభినయ్ గౌడ్ నేషనల్ ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ పెళ్లికి నేషనల్ ప్రెసిడెంట్ వరుణ్ చౌదరి జి మరియు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై వెంకట్ స్వామి మరియు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎన్ ఎస్ యు ఐ హనుమకొండ జిల్లా నాయకులు ఎర్రోళ్ల వంశీ మరియు ఆలోజి, అశోక్ నాయక్ ఎల్కతుర్తి మండల నాయకులు వంగ రవి కుమార్ యాదవ్ మండల నాయకులు ఎర్రోళ్ల రాజేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



## వనపర్తి జిల్లా కేంద్రంలో భీమ్ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

వనపర్తి మర్చి 03 (జనసముద్రం): ఈ నెల 15వ తేదీన ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగే భీమ్ దీక్ష వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. భీమ్ దీక్ష సభకు వనపర్తి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో భీమ్ దీక్ష యొక్క ప్రాముఖ్యతను ఏ విధంగా చేయాలి ఎలా చేయాలి అని జిల్లా కమిటీకి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వేరో నెట్వర్క్ రాష్ట్ర కమిటీ సభ్యులు దేవన్న, గద్వాల జిల్లా ఉపాధ్యక్షులు రఫీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ అశోక్, అధికార ప్రతినిధి ప్రకాష్, స్వేరో సీనియర్ నాయకులు అశోక్ పాల్గొనడం జరిగింది,




## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వదించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు

వనపర్తి జిల్లా మర్చి 03 (జనసముద్రం):

శ్రీరంగపురం మండలం జానంపేట గ్రామానికి చెందిన ఆంజనేయులు గాయత్రిల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.




## అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్ ) మూడవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మర్చి 3

మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ జిట్టబోయిన రామచంద్రు అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ జీవన్, జిల్లా నాయకులు గొగేల రాంబాబు, భూక్య శంకర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వారు మార్చి 21, 22, 23 తేదీల్లో మహారాష్ట్రలోని రాందేడ్ జిల్లాలో జరిగే అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్ ) మూడవ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ఈ మహాసభ ఉద్యమ శక్తిని పెంచేందుకు, ప్రజలకు మద్దతుగా నిలిచేందుకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.రైతుల సమస్యలు – ఉద్యమం తప్పనిసరి!కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతికి అప్పగించే విధానాలను వ్యతిరేకించాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు స్పష్టంగా చెప్పారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రైతు చట్టాలను రద్దు చేయాలన్న డిమాండ్ ఇంకా పూర్తి స్థాయిలో నెరవేరలేదని, కేవలం ప్రభుత్వ హామీలతో రైతాంగం మోసపోవద్దని వారు హెచ్చరించారు

# జిల్లా అభివృద్ధి 1000 కోట్ల నిధుల అంటూ హంగామా శంకుస్థాపనలు 550 కోట్ల పరిమితం

## బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



వనపర్తి మర్చి 03 (జానసముద్రం):బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ 1000 కోట్ల నిధుల పేరుతో హంగామా చేసిన ప్రభుత్వం శంకుస్థాపనలు మాత్రం 550 కోట్లకే పరిమితమయ్యాయని విమర్శిస్తూ పనులు ఎంత కాలంలో పూర్తి చేస్తారు చెప్పకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డిని విమర్శించడం బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని సాధారణ రైతు కుటుంబం నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగారని రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని పార్టీల కండువాలు మార్చిన చరిత్ర నీదని ఓటుకు నోటు కేసులో ఏ క్షణంలోనైనా తీర్పు వస్తే జైలుకు వెళ్లాల్సిన నీవు కిషన్ రెడ్డి మీద విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది శ్రమజీవులుల్ ఆచూకీ లేక వారం రోజులైనా బాధ్యతగల ముఖ్యమంత్రి సందర్శించడానికి సమయం దొరకలేదని మీరు చేసిన 550 కోట్ల అభివృద్ధి పనులలో కేంద్ర వాటా ఉందని విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదని రైతు రుణమాఫీకి పదివేల కోట్లు అప్పుకు కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ కొరకు కిషన్ రెడ్డి ఇంటికి పోయి బతిమిలాడిన విషయాన్ని మరిచిపోవద్దని కిషన్ రెడ్డి గారు లేకపోతే మామునూరు ఎయిర్పోర్ట్ రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం హైదరాబాద్ మెట్రో గిరిజన విశ్వవిద్యాలయం రామగుండం ఎరువుల కర్మాగారం పసుపు పసుపు బోర్డు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటయ్యాయి అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని కిషన్ రెడ్డి గారిపై చేసిన విమర్శలకు వెంటనే బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు


# స్నేహితులతో కలిసి నూతన దంపతులకు మొక్కలు బహుకరించిన

## హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న......



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 3

మహబూబాబాద్ జిల్లానెల్లికుదురు విబి పంక్షన్ హాల్లో క్లాస్ మెంట్ స్నేహితుడు పిల్లి రాజు సంధ్య దంపతుల కొడుకు సాయిరాం. సుస్మితల వివాహానికి స్నేహితులందరు కలసి వెళ్ళి. నూతన దంపతులను ఆశీర్వదించి. వారికి మొక్కలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు.హరిత మిత్ర అవార్డు గ్రహీత.మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ.....రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి గత 16 సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ నాటిన మొక్కలకు నీరు పోస్తూ వాటిని సంరక్షిస్తూ ఇప్పటివరకు 16 లక్షల మొక్కలు నాటనాని అన్నారు. భావి తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించాలని లక్ష్యంతో పెళ్లి రోజు గాని.పుట్టిన రోజు గాని ఒక ఆనవాయితీగా పెట్టుకొని ఎక్కడికైనా వెళ్లి వారికి మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుతనాని అలాగే మన ప్రధాన మంత్రి గారి అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని వారి పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పముతో ఇప్పటి వరకు 5500 మొక్కలు నాటనాని తెలిపారు.రాబోయే భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మీ బాధ్యతగా ఒక మొక్క నాటాలని కోరుతున్నాను. రోజు రోజుకు పెరిగి పోతుంన్న కలుష్యాన్ని రక్షించు కోవాల్సిన భాధ్యత కూడ మన అందరి పైన ఉన్నదని తెలిపారు. నేను ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని నావంతుగా కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని నవీన్.నాగన్న. శ్రీనివాస్ గౌడ్.మల్యాల నరసన్న. సట్ల అశోక్.రమేష్.వెంకన్న లు పాల్గొన్నారు.




## శ్రీతీర్థ జన్మదినం సందర్బంగా తోటి పిల్లలకు పుస్తకాల పంపిణి ముఖ్య అతిథిగా తవక్కాల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్

జనసముద్రం రామకృష్ణపూర్

పిల్లలకు తమ చుట్టూ ఉన్నవారికి సహాయం చేయడాన్ని నేర్పాలని తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలో తవక్కల్ హైస్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న శ్రీ తీర్థ పుట్టినరోజు సందర్భంగా తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చిన్నారి శ్రీ తీర్థను ఆశీర్వదించారు.అనంతరం ఆర్కే వన్,సుభాష్ నగర్ లో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా సోమవారం నోట్ బుక్స్,పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సహాయం చేయడంలో పిల్లలు ఎప్పుడూ ముందుండేలా.. తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు ఇలాంటి మంచి అలవాటును నేర్పిస్తే తల్లిదండ్రులకు కూడా సమాజంలో మంచి పేరు వస్తుందన్నారు. సహాయం చేసే గుణం నుంచి ఏర్పడే భావోద్వేగం పిల్లలను మరింత ఉన్నత స్థాయిలో నిలబడేందుకు ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కే. శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు జి.రజిత,చిన్నారి శ్రీ తీర్థ తండ్రి రాజలింగు మోతె,సోషల్ ఆక్టివిస్ట్ మహమ్మద్ పాష తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రంగనాయక స్వామి ని దర్శించుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి జిల్లా 03 (జనసముద్రం):

శ్రీరంగాపురం మండల కేంద్రంలో గలశ్రీరంగనాయక స్వామి ఆలయంలో శ్రీ రంగనాయక స్వామి దర్శించుకున్నరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చిన్నా రెడ్డి గారిని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, శ్రీరంగాపురం టౌన్ అధ్యక్షుడు గోవింద్ కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.



## రాయల్ మండి హౌస్ అండ్ రెస్టారెంట్ ప్రారంభించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.3)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు హైవేలో బీబీనగర్ పట్టణ కేంద్రానికి చెందిన అడ్డాల సునీల్,నాంపల్లి శివ ఇరువురికి చెందిన రాయల్ మండి హౌస్ అండ్ రెస్టారెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీబీనగర్ మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ బీబీనగర్ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,బీబీనగర్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,ఈసారపు అచ్చయ్య గౌడ్,పింగల్ అన్న సేవాదళ్ గౌరవాధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి. మోయిన్,తుమ్మల నరసింహారెడ్డి,ఏలుగుల నరేందర్,కాంగ్రెస్ యువజన నాయకులు సోమశివ తదితరులు పాల్గొన్నారు.



## జెవైజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.03)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం మామిళ్ళ గూడెం( పెద్దరావుపల్లి) చెందిన ముచ్చపోతుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా వాసి,జెవైజి ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యషీల్ గౌడ్ సహకారంతో యషీల్ అన్న యువసేన చుక్క వంశీకృష్ణ మాజీ వార్డ్ సభ్యులు చేతులు మీదుగా మృతుడి కుటుంబానికి రూ.5000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం వారి పిల్లల చదువుల కొరకు భవిష్యత్తులో తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.వారితోపాటు మృతుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు యశిల్ అన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే

## రైల్వే అధికారులకు పలు సూచనలు, సలహాలు,

## నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని సూచన

## రైల్వేస్టేషన్లో మౌలికవసతుల కల్పనపై ఆరా..



మహబూబాబాద్. జిల్లా పద్ధతి జనసముద్రం న్యూస్ మర్చి 3

మహబూబాబాద్ జిల్లాలోకొత్తగా వేస్తున్న మూడో రైల్వే లైన్ కు నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ రైల్వే అధికారులకు సూచించారు. రైల్వే మూడో లైన్ నిర్మాణపనుల పర్యవేక్షణలో భాగంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మౌళికవసతుల కల్పనపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ రైల్వే మూడో లైన్ కు మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో ఫ్లాట్ ఫారం తప్పనిసరిగా నిర్మించాల్సిందే అని అన్నారు. ప్రస్తుతం ఉన్న రెండు ఫ్లాట్ ఫారాలకు అదనంగా నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120మీట్లర్ల బేబీ ఫ్లాట్ ఫారం మాత్రమే నిర్మించి దీనికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడో నంబర్ ఫ్లాట్ ఫారం పై రైలు ఎక్కాల్సి ఉంటుందని అన్నారు. వాస్తవానికి 540మీట్లర్ల ఫ్లాట్ ఫారం అవసరం ఉంటుందన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయి ఫ్లాట్ ఫారం ఉంటేనే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు ఇబ్బందులు తలెత్తవన్నారు. రోజూ వేలాదిమంది ప్రయాణికులు, లక్షలాది రూపాయల ఆదాయంతో అత్యంత రద్దీగా ఉన్న స్టేషన్లో పూర్తిస్థాయి మౌళికవసతుల కల్పన అత్యవసరం అని అన్నారు. రెండునిమిషాలు ఆగే ట్రైన్ ఎక్కాలంటే చివరి సెకన్లలో అయినా ఎక్కే అవకాశం కేవలం నాలుగో ఫ్లాట్ ఫారం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అలాగె ట్రైన్ వస్తే శ్రీనివాస్ టాకీస్ ఏరియాలో విపరీతమైన రద్దీ ఉంటుందని అదనపు ఫ్లాట్ ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. అదనపు ఫుట్ ఓవర్ బ్రిడ్జితో పాటు లిఫ్టులు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్ కూడా అవసరమే అన్నారు. మున్ముందు మరిన్ని రైళ్లు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్ కు నాలుగో ఫ్లాట్ ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ గంటా శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ నాయకులు రామగోని రాజు, శంతన్ రామరాజు, చలమల్ల నారాయణ, మదన్ గోపాల్ లోయ, నర్సింహారావు, సిరిపురం వీరు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్ దీ పచ్చని పంటలు, పండించిన రైతులే సాక్ష్యం

## మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి జిల్లా మర్చి 03 (జనసముద్రం): పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్ దీని పండిన పంటలు, పండించిన రైతులే సాక్ష్యం. రూ.వెయ్యి లేదా రూ.1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుంది పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నది పాలమూరును పూర్తి చేసి నిబద్దత చిత్తశుద్దిని చాటుకోవాలి అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. ప్రభుత్వ సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు మన పాలకులు కావడం దౌర్భాగ్యం కేసీఆర్ ని తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకో ఎలాగూ తిట్టడానికే కదా సభలు పెట్టేది. చెప్పిందేంటి, చేయాల్సిందేమిటో వదిలేసి వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే సీఎం రేవంత్ దినచర్యగా మారింది. గత ప్రభుత్వం మీద, కేసీఆర్ మీద అభాండాలు వేయకపోతే రేవంత్ దినం గడవడం లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. అయినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదు. ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారు. తర్వాత అది హస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంతిమంగా మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే. అందుకే ఆయన జాతిపిత అయ్యాడు స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ ఆరేళ్లు జైలు జీవితం గడిపితే .. జవహర్ లాల్ నెహ్రూ తొమ్మిదిన్నరేళ్లు జైలు జీవితం గడిపారు. నెహ్రూ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో వారి పాత్ర విస్మరించలేనిది దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న వారు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూయిస్తున్నారు స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర లేదు కాబట్టి తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూయిస్తున్నారు తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ ని చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు తెలంగాణ వచ్చింది కేసీఆర్ గారి వల్లనే అని ఏపీ ప్రజలే చెబుతారు ప్రతి దానికి కేసీఆర్ గారిని నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం వనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారు కేసీఆర్ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటు గత ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు అవి ఇప్పుడు నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయి వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరం. వెనకటికి ఎన్ని లెంకల వ్యవసాయం అంటే 101 అన్నాడట. ఏది అని అడిగితే మా దొరది 100 నాది ఒకటి అన్నాడట. రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసింది గత ప్రభుత్వం. కొత్తగా రహదారులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నాం రూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా ? అసలు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు ? నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నారు ? సీఎంఓ అధికారులు ఏం పనిచేస్తున్నారు ? గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన వనపర్తి బైపాస్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు పనులను నిలిపివేశారు. రూ,120 కోట్ల ఎస్ డీ ఎఫ్ పనులను నిలిపివేశారు. దానికి చెందిన అన్ని సాక్ష్యాలు ఉన్నాయి. వనపర్తికి తలమానికం అయిన రాజప్రసాదాన్ని రాజు రాజా రామేశ్వర్ రావు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి అప్పటి ప్రధాని నెహ్రూ ద్వారా ప్రారంభింపచేశారు. ఆ తర్వాత అది ప్రభుత్వ కళాశాలగా మారింది ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ప్రాచుర్యం పొందింది. అక్కడ చదివిన వారు ప్రపంచ దేశాలలో ఉన్నారు శిథిలావస్థకు చేరిన కళాశాల, కళాశాల వసతిగృహాల నిర్మాణం కోసం కేటీఆర్ తో రూ.22 కోట్లతో శంకుస్థాపన చేశాం వనపర్తికి జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాల వచ్చి మూడేళ్లు అవుతుంది. మొదటి దశలో ఏడు కోట్ల పనులు చేపట్టాం. రెండో దశ పనులను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసింది. దేశంలోనే తొలిసారి బీసీ వ్యవసాయ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ ని ఒప్పించి కరీంనగర్, వనపర్తిలో ఏర్పాటు చేశాం. వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టాలను సవరించి వీటిని ఏర్పాటు చేశాం అది ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా దానికి కనీసం భవనం నిర్మించే ప్రయత్నం చేయడం లేదు వనపర్తిలో జరిగిన మార్పులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే అన్న విషయం రేవంత్ రెడ్డికి తెలియదా ? అప్పుడు రేవంత్ తిరిగిన రహదారులు ఎలా ఉన్నాయి ? ఇప్పుడు ఎలా ఉన్నాయి ? వనపర్తిలో నిర్మించిన 3200 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది కనిపించలేదా ? కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం, వనపర్తి రహదారుల విస్తరణ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల నిర్మాణాలు కనిపించ లేదా ? రాష్ట్రానికి ముఖ్యమంత్రి లాగా కాకుండా రాజకీయ పార్టీలో రెబల్ కార్యకర్తలా రేవంత్ వ్యవహరిస్తున్నాడు. 2014 తెలంగాణ ఏర్పాటుకు ముందు పాలమూరులో అంతకుముందు జూరాల ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు కింద 12 వేల ఎకరాలకు మినహా పాలమూరులోని ఏ ప్రాజెక్టు నుండి సాగునీళ్లు ఇవ్వలేదు. ఆ తర్వాత జొన్నలబొగుడ, గుడిపల్లి పంప్ హౌస్ లు పూర్తి చేసి సాగునీళ్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వంలోనే కాంగ్రెస్ వల్ల దేశానికి, రాష్ట్రానికి నష్టం జరిగింది అని చెప్పి బీఆర్ఎస్ లో చేరి మంత్రి అయిన జూపల్లి క్రిష్ణారావు, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కేసీఆర్ హయాంలో అసలు ఏ పని జరగలేదు అని అంటున్నాడు తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్లు, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఐదేళ్లు మంత్రిగా పాలమూరు అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేశాం. అలాంటి మమ్మల్ని రాజకీయాలు కలుషితం చేశాం అని చెప్పడం ఆశ్చర్యకరం తనకు చిన్నారెడ్డి ఆదర్శం అని రేవంత్ రెడ్డి చెప్పుకున్నాడు. మరి చిన్నారెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన టికెట్ అమ్ముకున్నారని చిన్నారెడ్డే చెప్పారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నేళ్లయింది ? డీసీసీ కార్యాలయాన్ని జూపల్లి క్రిష్ణారావు తగులబెట్టింది వాస్తవం కాదా? వనపర్తి సభలో రూ.500 సిలిండర్ వస్తుందా ? అని రేవంత్ అడిగితే రావడం లేదని సభలోనే మహిళలు చేతులు ఎత్తి చెప్పారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 15,185 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది . కొన్నాళ్లక్రితం జిల్లాల ఏర్పాటుకు హేతుబద్దత లేదు అని, ఒక్క నియోజకవర్గంతో జిల్లాను ఏర్పాటు చేస్తారా ? అని వనపర్తి జిల్లాను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఎగతాళిగా మాట్లాడాడు నిన్న వనపర్తి వెళ్లిన రేవంత్ రెడ్డి పశ్చాత్తాపం ప్రకటించాలి. కేసీఆర్ ను ఒప్పించి రూ.50 కోట్ల రామన్నగట్టు రిజర్వాయర్ ను సాధించుకున్నాం. దానికి శంకుస్థాపన కూడా జరిగింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం దానికి మళ్లీ జీఓ విడుదల చేసింది డాక్టర్ బాలకిష్టయ్య వనపర్తికి విశేష సేవలు అందించారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అక్కడి క్రీడా ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం జరిగింది. ఆయన ఆసుపత్రి సమీపంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయించారు. తెలంగాణ వచ్చిన తర్వాత జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ బాలకిష్టయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది అని అభివృద్ధి పునాదులు వేసింది మేమే పనులు చేసింది మేమే మీరు కొత్తగా పేరు తెచ్చుకోవాలి అనుకుంటే పనులు చేసి చూయించండి. కాంగ్రెస్ పార్టీ కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తుంది. తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షతో పనిచేశాం. అదే ఆలోచనతో పనిచేస్తాం. తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్



## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

వెల్దండ,మార్చ్,04(జనసముద్రంన్యూస్)

వెల్దండ మండలో నారాయణపూర్ గ్రామానికి చెందిన మజ్జిలాల్ అనారోగ్యం తో ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలు సుకున్న తోటి స్నేహితులు సోమవారం మజ్జిలాల్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.43000 వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్,ఎండి అలీలుద్దీన్,శంకర్ నాయక్,శ్రీను నాయక్,రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదం కత్తులతో పరస్పర దాడి చేసుకున్న రెండు వర్గాలు



జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గొల్లగూడెం గ్రామంలో భూమి వివాదం వలన ఇరువర్గాలు మధ్య గొడవ జరిగింది. ఆ గ్రామానికి చెందిన ముత్తారవు.దుర్గయ్య. వెంకన్న. సంజీవరావు. పుల్లారావు అనే అన్నదమ్ములకు సుమారు 6 ఎకరాల భూమి ఉంది. వారి భూమి పంపకాల నేపథ్యంలో చెలరేగిన గొడవ దాడికి దారి తీసింది. ఈ ఘర్షణలో ఇరు వర్గాలు కత్తులతో దాడి చేసుకోగా ఐదుగురకు గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వీరిని దమ్మపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.3)

జనసముద్రం న్యూస్ తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న మంద రామచంద్రయ్య కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు.రామచంద్రయ్య మృతి చెందడం బాధాకరమన్నారు.రైతులు ప్రజలందరూ ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభను ఘనంగా జరిగింది

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి



వనపర్తి జిల్లా మార్చ్ 3 (జనసముద్రం): ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఎంపీల పోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను భారీ ఎత్తున విజయవంతం చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం జిల్లాల అధ్యక్షులకు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులకు మండలాల అధ్యక్షులకు గ్రామ పార్టీ అధ్యక్షులకు, మాజీ ప్రజాప్రతినిధులకు మరీ ముఖ్యంగా మీడియా మిత్రులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిత్రులకు సహకరించినటువంటి అధికారులకు అందరికీ కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## పదవి విరమణ లో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చ్03

ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన ప్రధాన ఉపాధ్యాయుడు దేవశావ్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ హాజరై ఆయన దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఎల్ఆర్ఎస్ పై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన కమిషనర్ వీరారెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.03)జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజున ఎల్ఆర్ఎస్ పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరారు.ఇప్పటి వరకు విలీన గ్రామాలతో కలిపి 17వేల 10 అప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు.మార్చి 30 వరకు 25% రాయితీ అందుబాటులో ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా ప్రవేశ పెట్టిన ఈ స్కీం ను ప్రజలందరూ ఈ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మేనేజర్ నిర్మల,సిబ్బంది కిరణ్,సాయి రాజ్,వార్డు ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు-జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.03)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్,జిల్లా యువజన నాయకులు బద్ధం వాసుదేవ రెడ్డి మొదలగు వారు శుభాకాంక్షలు తెలియజేశారు.